జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 12-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 481 పేజీలు: 4 వెల : రూ.7




* పలాస నియోజకవర్గంలో మొక్కుబడిగా నిర్వహణ * గిరిజనులకు అవగాహన కల్పనలో పలాస ఎక్సైజ్ అధికారులు విఫలం * గిరి ప్రాంతాల్లో జోరుగా నాటుసారా తయారీ * ఎక్కడికక్కడ బెల్టు షాపులు





# నవోదయం 2.0 నీరుగార్చారు!

**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 11 (వార్త):** నకిలీ మద్యం, డ్రగ్స్, గంజాయి, సారా నిర్మూలనకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. సారా రహిత జిల్లాలుగా మార్చడమే లక్ష్యంగా ఎక్సైజ్ అధి కారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి వుంది. ఇంతటి మంచి కార్యక్రమాన్ని పలాస ఎక్సైజ్ శాఖ అధికారులు గాలికొదిలేశారు. పలాస నియోజకవర్గంలో ఏయే గ్రామాల్లో నాటుసారా తయారీ అవుతుందన్న విషయం కొందరు ఎక్సైజ్ అధికారులు, సిబ్బందికి తెలిసినప్పటికీ నవోదయం 2.0 కార్యక్రమాన్ని అమలు చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గిరిజనులకు జీవనోపాధి లేక ,




అవగాహన కల్పించే వారు లేకపోవడంతో వారు నాటుసారా వంటకాలు చేయడంతో పాటు అమ్మకాలు కూడా చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దీనికితోడు కొందరు వ్యాపారులు వారికి డబ్బులు ఆశ చూపి గుట్టుగా సారా తయారీ చేయిస్తున్నారు. వారిపై ఉక్కుపాదం వేయాల్సిన ఎక్సైజ్ అధికారులు నిద్దరోడుతున్నారు. కాగా, పలాస నియోజకవర్గంలో 25 మద్యం షాపులు ఉన్నాయి. అవన్నీ కూడా ఓ టీడీపీ నేత కనుసన్నల్లోనే నడుస్తున్న విషయం పలాస-కాశీబుగ్గ జంట పట్టణంలో ఎవరిని అడిగినా చెబుతారు. ఓ బాబు.. మరో నలుగురు ఆధ్వర్యంలో బెల్టుషాపులకు మద్యం సరఫరా అవుతోంది. ఏకంగా టీడీపీ నేత వెనుకవుండి వ్యవహారం నడిపిస్తుండడం, ఎక్సైజ్ అధికారులకు వాటాలు వెళుతుండడంతో వారు సైలెంట్‌గా ఉంటున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నకిలీ మద్యం వ్యవహారం గుప్పుమంటోంది. టీడీపీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం కూడా సాగుతోంది. సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుతున్నారు. ఈ నేపథ్యంలో మద్యం వ్యాపారులు సిండికేట్ అయ్యేలా చూసిన టీడీపీ నేత ఒకింత జాగ్రత్తలు తీసుకుంటూ తనపేరు బయటకు రాకుండా శతవిధాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను.. అడ్డుకుంటాం

* చంద్రబాబు అబద్ధాలు, మోసాలను ప్రజల్లోకి తీసుకువెళదాం
* కోటి సంతకాల ఉద్యమంతో కూటమిని కూకటి వేళ్లతో పెకిలిద్దాం
* అన్యాయానికి గురైన వైసీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్
* నియోజకవర్గంలో టీడీపీ నేతల కనుసన్నల్లోనే మద్యం వ్యాపారం
* స్థానిక సంస్థల ఎన్నికలకు.. వైసీపీ శ్రేణులు సిద్ధమవ్వండి
* మాజీ మంత్రి, వైసీపీ నేత డాక్టర్ సీదిరి అప్పలరాజు

**పలాస, అక్టోబరు 11 (వార్త):** పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్యను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, దీన్ని వైసీపీ అడ్డుకుంటుందని మాజీ మంత్రి, వైసీపీ నేత డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం ద్వారా ప్రైవేట్ రంగా నికి కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధమవుతోందని తెలిపారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక చర్యలను అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనిపై వైసీపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. శనివారం పలాసలోని కీర్తన ఫంక్షన్ హాల్‌లో వైసీపీ పలాస నియోజకవర్గం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ నలు మూలల నుంచి భారీగా వైసీపీ శ్రేణులు తరలివచ్చాయి. తొలుత డిజిటల్ బుక్‌ను వైసీపీ నేతల మధ్య ఆవిష్కరిం చారు. అనంతరం సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ అధికార మదంతో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల అరాచకాలకు వైసీపీ నేతలు, కార్యకర్తలపై దాడులకు దిగు తున్నారన్నారు. వారికి బుద్ధి చెప్పేందుకు అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 'డిజిటల్ బుక్'ను తీసుకొచ్చారన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నవంబర్ 22 వరకు కోటి సంతకాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలు టిడిపి నాయకులే చేస్తున్నారన్నారు. పలాస నియోజకవర్గంలో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, ఇక్కడ మద్యం వ్యాపారం టీడీపీ నేతల కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు హనుమంతు వెంకట్రావు దొర, పలాస



పట్టణ అధ్యక్షులు శిస్టు గోపి, జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ ప్రతినిధి పాలిన శ్రావణి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు అగ్గున సూర్యారావు, దువ్వాడ మధుకేశ్వర రావు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్, పలాస రూరల్ మండల శాఖ అధ్యక్షులు దువ్వాడ రవి, వజ్రపు కొత్తూరు మండల శాఖ అధ్యక్షులు కిర్రి రాజారావు, మందస మండల శాఖ అధ్యక్షులు దల్లి జానకి రెడ్డి, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మడియ రామకృష్ణ, నేతలు తిరునగరి సవరయ్య మాస్టర్, మద్దిలి బాలకృష్ణ యాదవ్, మజ్జి హేమరాజు, సిందిరి జగన్, సవర సోమేశు, బత్తిన లక్ష్మణ్, బాడ జగన్నాయకులు, పందిరి బైరాగి, గున్న జోగారావు, సీర ప్రసాద్, సేనాపతి దివ్య, సుజాత పండ, చింతాడ సుధా గణపతి, డొక్కరి హరికృష్ణ, మార్పు వెంకటరమణ, కుర గౌడ్, నాగేశ్వర బృందావన్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ.. నేరాలకు అడ్డా

* జగన్.. నకిలీ మద్యంను ప్రోత్సహించారు
* వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మద్యం కుంభకోణం
* దీనిపై చర్చకు సిద్ధమా
* ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**శ్రీకాకుళం, అక్టోబరు11(వార్త):** రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రవేశ పెట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికే దక్కుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శించారు. గత ప్రభుత్వం హయాంలో జగన్ కల్తీ మద్యాన్ని ప్రోత్సహించి ఆదాయం చేసుకున్నారన్నారు. శనివారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నేరగాళ్లని ప్రోత్సహించడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. లిక్కర్ స్కాంలో కోట్లాది రూపాయలు కొల్ల గొట్టి ఆఫ్రికాలో కంపెనీలు పెట్టిన వైసీపీ నాయకులకు కూటమి ప్రభుత్వంపై విమర్శించే అర్హత లేదన్నారు. కల్తీ మద్యం సరఫరా ముద్దాయి మిథున్ రెడ్డి సీబీఐ విచారణ అడగడం హాస్యాస్పదమన్నారు. మద్యం కుంభకోణంపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. వైసీపీ నేరాలకు అడ్డాగా మారిందని ఘాటుగా విమర్శించారు. సమావేశంలో టీడీపీ నేతలు పీఎంజే బాబు, సింతు సుధాకర్, ప్రధాన విజయరామ్ పాల్గొన్నారు.

# జూన్ నాటికి మూలపేట పోర్టు పూర్తి

**ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు**

**సంతబొమ్మాళి, అక్టోబరు 11 (వార్త):** వచ్చే జూన్ నాటికి మూలపేట పోర్టు పనులు పూర్తవుతుందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. మూలపేట పోర్టు పనులను ఏపీ మారిటైమ్ బోర్టు సీఈవో అభిషేక్ కుమార్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. నార్త్, సౌత్ బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, బెర్తులు, రహదారులు, పరిపాలన భవనాలు, రైలు మార్గం, గిడ్డంగుల నిర్మాణాల పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎండీ సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, పోర్టు జీఎం శంకర్ పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కోటి సంతకాల సేకరణలో భాగస్వామ్యం కండి

**పోలాకి, అక్టోబరు 11(వార్త):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నందున వైసీపీ కోటి సంతకాలు సేకరిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండలం ఉరజాం గ్రామంలో శనివారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కోటి సంతకాల సేకరణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మెడికల్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో కృష్ణ చైతన్య పాల్గొన్నారు.



# కల్తీ మద్యం కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలి

**-జిల్లా వ్యాప్తంగా 13న భారీ నిరసన ప్రదర్శనలు**

**-వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్**

**నరసన్నపేట, అక్టోబరు11(వార్త):** రాష్ట్రాన్ని కుదిపేసిన కల్తీ మద్యం కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అక్టోబర్ 13వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ ప్రకటించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు, ముఖ్యంగా మహిళా కేడర్ పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ, కల్తీ మద్యం ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయని, ఇది స్వతహాగా దేశ చరిత్రలోనే అతి పెద్ద కుంభకోణంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులందరినీ విచారణ ద్వారా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. "టీడీపీకి నిజంగా సంబంధం లేకపోతే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఇళ్ల సమీపంలోనే నకిలీ మద్యం తయారీ జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టిన ఈ ఘోర కుంభకోణానికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణదాస్ డిమాండ్ చేశారు.



# ప్రపంచాన్ని మార్చగల ఏకైక ఆయుధం విద్య



**మందస, అక్టోబరు 11(వార్త):** ప్రపంచాన్ని మార్చగల ఏకైక ఆయుధం విద్యేనని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. అంబుగాంలో ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా శ్రీపవనపుత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో జిల్లాస్థాయి ప్రాథమిక స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాసం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుండి 100 టీములు హాజరయ్యారు. విజేతల్లో మొదటి పది స్థానాల పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మందస సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల ఏకైక ఆయుధం విద్య మాత్రమే నని, విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చునని తెలియజేశారు. విద్యార్థులు విద్యను నిర్లక్ష్యం చేయకూడదని, మాదకద్రవ్యాలకి బానిస కాకూడదని తెలియజేశారు. ప్రతిభ పరీక్షలో జిల్లా ప్రథమ స్థానం మందస మండలానికి చెందిన బిన్నలమదనాపురం పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజేతలుగా నిలిచారని, ద్వితీయ స్థానం కంచిలి మండలానికి చెందిన మండల పరిషత్ హంపురం పాఠశాల సాధించిందని, తృతీయ స్థానం వజ్రపు కొత్తూరు మండలం మంచినీళ్ల పేట సాధించిందని, నాలుగవ బహుమతి మందస మండలానికి చెందిన కొత్తూరు(ఎన్ఎల్) సాధించారని నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ పవనపుత్ర సేవా సంస్థ స్థాపించిన నుండి జిల్లాలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాన్ని నిలబెట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, ఇటువంటి సంస్థలకు సహాయ సహకారాలు అందించి ముందుకి తీసుకు వెళ్లడానికి కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అంబుగాం గ్రామ సర్పంచ్ వెంకమ్మసవరయ్య, ఎంపిటిసి దున్న హైమావతి పురుషోత్తం, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు గున్న రమేష్, దాసరి ఈశ్వరరావు, పూర్వపు ఎంఈఓ బాబురావు, మజ్జి రంగారావు, మాజీ ఎంపిటిసి చౌదరి మురళి, మజ్జి హేమరాజు, చౌదరి మురళీకృష్ణ, మజ్జి శంకర్రావు, గంగెట్ల హిరంబో, సప్ప జీవనరావు, రెళ్ల జగదీష్, మెండ లక్ష్మణరావు, మజ్జి శ్రీధర్, మజ్జి వైకుంఠరావు, బత్తిన తారకేశ్వరరావు, ఇంటెనుక ఖగేష్, మజ్జి శివకేశవరావులతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పవనపుత్ర సేవా సంస్థ వ్యవస్థాపకుడు మజ్జి భాస్కరరావు, మాజీ అధ్యక్షులడుకొల్లి పాల్గుణరావు, సభ్యులు పర్రి చిరంజీవి, రు%శీ%కు తారకేశ్వరరావు, పర్రి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జీడి కార్మికులకు న్యాయం చేయాలి

**మందస, అక్టోబరు 11(వార్త):** జీడి కార్మికుల సమస్యలు పరిష్కారం చేసేందుకు జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని, సత్యసాయి క్యాష్యూ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి యన్.గణపతి, ఉపాధ్యక్షుడు కె.కేశవరావు, జీడి సంఘం నాయకులు జి.బాలమ్మ డిమాండ్ చేశారు. భైరిసారంగపురం, ఆర్.కె.పురం పరిధిలో గల జీడి, రైస్ మిల్లు కార్మికులతో నిరసన ర్యాలీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి యాజమాన్యం గత 10 నెలల నుండి పని ఇవ్వకుండా కార్మికులకు ఇబ్బందికి గురి చేయడం సరైనది కాదని అన్నారు. పని ఇవ్వలేనిచో గ్రాడ్యూటి, ఇతర కాంపన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు పని ఇవ్వకుండా అనధికారికంగా షెడ్డులలోకి పిక్కలు తరలించి పని చేసుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఒప్పందం ప్రకారం బోనస్ చెల్లించకుండా వ్యత్యాసం చూపుతున్నారన్నారు. అన్ని చట్టాలను ఉల్లంఘిస్తున్న యజమానులపై జిల్లా అధికార యంత్రాంగం ఏ చర్య తీసుకోకపోవడం వల్లనే ఇటువంటి చర్యలుకు పాల్పడుతున్నారన్నారు. పరిశ్రమలలో మౌలిక సౌకర్యాలు లేకుండా కనీసం భద్రతా చర్యలు కూడా అమలు చేయకుండా కార్మికులను హెరాష్ చేస్తున్నారని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం పరిశ్రమలలో పూర్తి స్థాయిలో పని కల్పించాలని, పియఫ్, ఇయస్ఐ అమలు చేయాలని, మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రీసత్య సాయి క్యాష్యూ యాజమాన్యం కార్మికులకు ఈ నెల 20వ తేది లోగా పరిష్కారం చూపనిచో 21న యజమాని ఇంటి వద్ద నిరవధిక నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. రైస్ మిల్లు కార్మికులకు వేతనాలు ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మిల్లు డ్రైవర్లు వేతన సవరణ వెంటనే చేయాలని కోరారు. కార్యక్రమంలో జీడి రైస్ మిల్లు కార్మికులు నాయకులు కె.శాంతమ్మ, బి.భారతి, కుమారి, ధనలక్ష్మి, డి.లక్ష్మి, కె.కృష్ణారావు, బి.మల్లేసు, ఆర్.ఏకాశీతో పాటు జీడి, రైస్ మిల్లు కార్మికులు పాల్గొన్నారు.




# వ్యాపార అభివృద్ధితో పాటు పది మందికి ఉపాధి కల్పించండి




**కోటబొమ్మాళి, అక్టోబరు 11(వార్త):** సమాజంలో యువతీ యువకులు వ్యాపార అభివృద్ధితోపాటు మరో పది మందికి ఉపాధి కల్పించే దిశగా పయనించాలని పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్, టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి, కళింగ వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు అన్నారు. శనివారం మండలం కొత్తపేట కూడలిలో స్వర్గీయ డోకి మోహన్ రావు రైస్ మిల్ ప్రాంగణంలో డోకి రమణమూర్తి కుమారుడు డోకి మణికంఠ గోపి, గోవిందరాజులు కుమారుడు సత్య శ్రీనివాస్ సహితంగా ఏర్పాటుచేసిన శ్రీ వీరభద్ర కామేశ్వరి ట్రేడర్స్ ను వారి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య తీరే విధంగా ఎవరి కాళ్ళ మీద వాళ్ళు నిలబడి వ్యాపార సంస్థలు నెలకొల్పి తద్వారా మరో పదిమందికి ఉపాధి కల్పించే విధంగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శ్రీకాకుళం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పైడిశెట్టి జయంతి, అంతవరపు ప్రసాద్, డోకి కృష్ణమోహన్, కోటబొమ్మలి మాజీ ఎంపీపీ తెర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, కర్రి అప్పారావు, దేశం నేతలు బోయిన శారద, బాడాన రమణమ్మ, బెండి అన్నపూర్ణ, కొత్తమ్మ తల్లి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోరాడ గోవిందరావు, కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉగాది శేషగిరి తదితరులు పాల్గొన్నారు.




## చెస్ పోటీల్లో జనప్రియకు ప్రథమస్థానం

**నరసన్నపేట, అక్టోబరు 11(వార్త):** రాష్ట్రస్థాయి అటవీశాఖ స్పోర్ట్స్ మీట్లో భాగంగా నిర్వహించిన చెస్ పోటీలలో నరసన్నపేటకు చెందిన మూలపేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జనప్రియ ప్రథమ స్థానంలో నిలిచింది. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10వ తేదీలలో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో స్పోర్ట్స్ మీట్లో చెస్ పోటీలు నిర్వహించగా జనప్రియ పాల్గొన్నారు. ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతో శుక్రవారం రాత్రి ఆమెకు మెడల్ అందజేశారు.

## విశ్రాంత ఆర్జేడీ దుర్గారావుకు నేడు పౌర సన్మానం



**జలుమూరు, అక్టోబరు 11(వార్త):** జిల్లా ఆర్జేడీ ప్రగడ దుర్గారావు ఉపాధ్యాయ స్థాయి నుంచి కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపల్‌గా అనేక మందితో సత్కారాలు అందు కున్నారు. సామాన్య వర్గం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన నేటికీ సామాన్య కుటుంబాల పిల్లలపై మానవతా దృక్పథంతో విద్యా సహాయని అందిస్తుంటారు. అటువంటి వ్యక్తి పదవీ విరమణ అనంతరం చల్లవానిపేట అలుదు జలుమూరు గ్రామాలకు చెందిన అభిమానులు విజ్ఞాన్ దుర్గ సిబ్బంది ఆదివారం భారీ పౌర సన్మాన కార్యక్రమాలు ఏర్పాట్లు చేపడుతున్నారు.

## ఓట్ చోరీపై సంతకాల సేకరణ




**జలుమూరు, అక్టోబరు 11(వార్త):** గత నెలలో లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓటు చోరీ గద్దెచోడె అనే ఉద్యమం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఈ రోజు నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలం చల్లవానిపేట గ్రామంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కె.వి ఎల్ ఎస్ ఈశ్వరి ఓటరు నుంచి సంతకాలు సేకరించి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పై ఓటర్లు తీవ్రంగా వ్యతిరేకత ఉన్నదని ఈ ఉద్యమంలో నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మామిడి సత్యనారాయణ, నియోజకవర్గ బిసి సెల్ చైర్మన్ పైలా రామారావు, నరసన్నపేట టౌన్ అధ్యక్షులు గుట్టు కృష్ణమోహన్ ఈ సంతకాల సేకరణలో పాల్గొని విజయవంతం చేశారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి



**నరసన్నపేట, అక్టోబరు 11(వార్త):** రెవెన్యూ శాఖ పరిధిలో పిజిఆర్ఎస్లో వస్తున్న ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని నరసన్నపేట నియోజకవర్గం ప్రత్యేక అధికారి జి.జయదేవి సూచించారు. శుక్రవారం రాత్రి నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో పోలాకి, నరసన్నపేట, జలుమూరు, సారవకోట తహశీల్దార్లతో పాటు రెవిన్యూ పరిశీలకులుతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన దాన్ని పరిష్కారానికి కృషి చేయాలని ఆమె ఆదేశించారు. అధికారులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా అడ్డుకున్న పోలీసులు

**నరసన్నపేట, అక్టోబరు 11(వార్త):** మడపాం జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం టోల్ ప్లాజా వద్ద సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వాహనంలో 16 ఆవు దూడలు ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని నరసన్నపేట పోలీస్ స్టేషన్కి తరలించారు. ఎస్సై సిహెచ్ దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కారును తగులపెట్టిన గుర్తు తెలియని దుండగులు

**జలుమూరు, అక్టోబరు 11(వార్త):** అంధవరం పంచాయతీ రామకృష్ణపురంలో గుర్తుతెలియని దుండగులు ఒక కారును తగులబెట్టారు. గ్రామానికి చెందిన విష్ణు దేవాలయం అర్చకుడు మర్ల ప్రశాంత్ కారు తన ఇంటి వద్ద ఉన్న షెడ్డులో ఉంచారు. శుక్రవారం తెల్లవారుజామున కారు నుంచి మంటలు చెలరేగడం గుర్తించిన ప్రశాంత్ ఆపేందుకు ప్రయత్నించినప్పటికి దగ్ధమైంది. ఈ ఘటనపై జలుమూరు పోలీసులకు ఆయన ఫిర్యాదు చేయగా హెచ్సి కేసు నమోదు చేశారు.





## దైవత్వం కోసం పాదయాత్ర

**వీరఘట్టం, అక్టోబరు11(వార్త):** దైవత్వం పొందేందుకు 20 కిలోమీటర్లు పాదయాత్ర చేసి తమకున్న దైవభక్తిని చాటుకున్నారు వీరఘట్టం కు చెందిన సనాతన భక్తులు. శనివారం స్థానిక పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నుండి గరుగుబిల్లి మండలం తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు 20 కిలోమీటర్ల మేరకు దైవ యాత్ర ను కొనసాగించారు. మెయిన్ రోడ్డు గుండా నడుచుకుంటూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, విద్యార్థులు బాగా చదువుకొని మెరుగైన విద్యాభ్యాసం కొనసాగించాలని, ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు .

## ఈదుపురం చర్చిలో పరిశుద్ధుల సహవాసము



**ఇచ్ఛాపురం, అక్టోబరు11(వార్త):** ఈదుపురం, ఒడియా చర్చి లో పాస్టర్ భీమ్ బెహరా మందిరములో రెండవ శనివారం ఉపవాస ప్రార్ధన స్థానిక సంఘకాపరీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రత్తి విజయకుమార్ పాల్గొన్నారు. ఆనేక ప్రాంతాలనుండి దైవ సేవకులు, పెద్దలు, యవ్వనస్తులు, పిల్లలు అనేకమంది ప్రార్ధన లో పాల్గొన్నారు. శక్తి వంతమైన స్తుతి ఆరాధనా నిర్వహించారు.దీవెనకరమైన క్రైస్తవులు గా ఎలావుండాలిఅనే ఉజ్జీవకరమైన వర్తమానము ద్వారా అనేక మంది ఆకర్షితులై ప్రభువు మహిమ పరచి అనంతరం ప్రార్ధన పరులైన,పరిశుద్ధాత్మ వరములు కలిగిన దైవ సేవకులు కష్టాలలో,భాదలలో,శ్రమలలో, దీర్ఘకాలం పాటు అనారోగ్యం తో ఉన్నా వారి గురుంచి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారు గురుంచి,యావ్వనస్తులు ఉద్యోగాల కోసం గర్భఫలలకోసం ఇంకా సంఘాల లో ఉజ్జీవము కోసము, రక్షణ లేనివారు రక్షింపబడులాగున్నా ప్రార్ధనలు చేశారు. అధ్యక్షులు . ఏలీయా , ఆనందరావు , శేఖర్ పాస్టర్ ఇంకా ఆనేక మంది దైవ సేవకులు పాల్గొన్నారు.

## నేడు మందసలో మొక్కలు నాటివేత

**మందస, అక్టోబరు 11(వార్త):** మందసలో ఈ నెల 12న గో గ్రీన్ మందస ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడుతుందని గో గ్రీన్ మందస ప్రతినిధులు తెలిపారు. ఉదయం 7గంటలకు పాతఎమ్మార్వో ఆఫీస్ నుండి గౌడవీధి జంక్షన్ వరకు డివైడర్ మధ్యన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. సభ్యులందరూ కార్యక్రమంలో తప్పక భాగస్వామ్యులు కావాలని వారు కోరారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**ఇచ్ఛాపురం, అక్టోబరు11(వార్త):** బొడ్డఖాళీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఉత్కళాంధ్రుల సంప్రదాయం ప్రకారం కార్తీకమాస ఒకటో శనివారం సందర్భం గా ఉదయం 6గంటలకి ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే 10గంటలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అలాగే ఒరిస్సా నుండి ఆంధ్ర నుండి స్వామివారి యొక్క దర్శనాల కొరకు వేలాదిమంది భక్తులు పోటెత్తారు.ఎవరైనా ప్రతి శనివారం అన్నదానం కొరకు దాతగా ముందుకి రావాలనుకునేవారు అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించాలనే వారు కమిటీని సంప్రదించాలని కోరారు.

## భగవద్గీతతోనే పరిపూర్ణత

**కోటబొమ్మాళి, అక్టోబరు 11(వార్త):** ఆధ్యాత్మిక పరిపూర్ణ సాధనకు భగవద్గీతను మించింది లేదని వరాహ పురాణం చెబుతుందని విజయనగరం గీతాప్రచారకులు చలుమూరి అన్నపూర్ణమ్మ అన్నారు. శనివారం లఖందిడ్డి అయ్యప్ప ఆలయంలో అర్చకులు రామాయణం సన్యాసిరావు, ఆలయ ధర్మకర్త బమ్మిడి గణపతి ఆధ్వర్యంలో జరిగిన సత్సంగసమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. మానవుడు అస్థిర విషయాల వలలో చిక్కుకుని శాశ్వత సుఖానికి దూరమవుతున్నాడని, అఖిల సృష్టిని అవరించి అఖండ జ్యోతిగా వెలుగుతున్న ఈశ్వరుడు మరెక్కడో లేడని, మనిషి దేహంలోనే ఉన్నాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకారులు సనపల కరుణ్క ఎమార్, బమ్మిడి శ్రీరాములు, బలగ క్రిష్ణారావు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



# కల్తీ మద్యం దందాల్ని అరికట్టాలి : రెడ్డి శాంతి

**హిరమండలం/ఎల్ఎన్ పేట, అక్టోబర్ 11(వార్త):** రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం కుటీర పరిశ్రమగా మారి ప్రజల ప్రాణాలు తీస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు. శనివారం ఆమె స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం సిండికేట్లు, రాజకీయ నాయకులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాల నిర్వాహకులు, ఎక్సైజ్ అధికారుల మధ్య ఎంతటి అనుబంధం పెనవేసుకుపోయిందో చెప్పేందుకు తాజాగా వెలుగుచూసిన రెండు ఘటనలే సాక్ష్యాలన్నారు. ఎక్కడో అటవీ ప్రాంతాల్లో నాటుసారా తయారు చేస్తుంటే గుర్తించి మరీ దాడులు నిర్వహించే అధికారగణానికి నగరాలు, పట్టణాల నడిబొడ్డున ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని మరీ నకిలీ మద్యం తయారు చేసి, మద్యం దుకాణాలు, బార్లు, బెల్టు షాపులకు తరలించి అమ్ముతున్నా తెలియదనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎక్సైజ్ అధికారులు, టీడీపీ నాయకుల వెన్నుదన్ను లేకుండా ఇది సాధ్యం కాదని స్పష్టం చేశారు. నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఎక్సైజ్ అధికారులకు కనిపించక కాదు... కాసుల మత్తులోనే ఆ దందాకు సహకరించారనేది స్పష్టమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ ఆధీనంలో దుకాణాలు ఉండేవి. ఫ్యాక్టరీలు తయారీ దగ్గరనుంచి కింద సప్లై వరకూ ప్రతిచోటా చెక్ ఉండేది. కల్తీ మద్యాన్ని మధ్యలో చొప్పించడం అసంభం. టీడీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఒక కుటీర పరిశ్రమలాగా తయారై, అన్ని ప్రాంతాలలో యథేచ్ఛగా ఉత్పత్తి అవుతోందని. ఇవాళ ప్రతి నాలుగైదు బాటిళ్లలో కూడా ఒక కల్తీ మద్యం బాటిల్ ఉంటోందన్నారు. ఇది ప్రజల ప్రాణాలను హరిస్తున్నటువంటి భయంకరమైన పరిస్థితులు సృష్టిస్తోందన్నారు. "రాష్ట్రంలో కూటమి పాలనలో మద్యం ఏరులై పారుతోందని ఇటువంటి అడ్డూ అదుపులేని మద్యం విక్రయాల వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. దీనివలన ఇంటిలో ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని. సంపాదన అంతా మద్యం కోసమే ఖర్చు కావడం వలన కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయన్నారు. ఆరోగ్య పరిస్థితి దినదిన గండంగా మారుతున్నాయని. నాణ్యత లేని, కల్తీ మద్యం సేవించడం వలన ప్రజల ఆరోగ్యం విషమిస్తోంది, అనేక ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే... నకిలీ మద్యాన్ని నియంత్రించాలన్న ఉద్దేశం ఉంటే, ములకలచెరువులో, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో సోదాలు చేసి, బెల్టుషాపుల్లో తనిఖీలు




చేసేది. అలాగే పర్మిట్ రూమ్స్ లో కూడా తనిఖీలు . కల్తీ మందు సప్లై చైన్ మొత్తం బ్రేక్ చేసేవాళ్లు. నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్తం కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు. అలా ఎందుకు జరగపోవడానికి కారణం.. దీనికి గ్యాంగ్ లీడర్ చంద్రబాబునాయుడే.తక్షణమే టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

# సీజేఐ గవాయిపై దాడి హేయం



**మందస, అక్టోబరు 11(వార్త):** భారత అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయిపై బూటు దాడి అత్యంత హేయమని, దీనిని ప్రతి భారతీయుడు ఖండించాలని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి మోహనరావు అన్నారు. మందసలో గల డాక్టర్ అంబేద్కర్ విజ్ఞాన భవనంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ దాడి ఒక్క గవాయిపై కాదని భారత న్యాయ వ్యవస్థపైనే కాకుండా ప్రపంచం గర్వించదగ్గ అతిపెద్ద లిఖిత పూర్వక భారత రాజ్యంగంపై అన్నారు. దీనిని కొంతమంది మనువాదులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సంఘ కార్యదర్శి ఎస్.కాళిదాసు మాట్లాడుతూ ఈ నెల13న(సోమవారం) సాయంత్రం 4గంటలకు మందస కూడలిలో భారత రాజ్యాంగ రూపశిల్పి డా.బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహం నుండి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వరకు కొవ్వొత్తుల ర్యాలీ, నిరసన కార్యక్రమం, అనంతరం మానవహారం ఉంటుందన్నారు. దళిత, గిరిజన, బహుజన, మైనారిటీ, జేఏసి నాయకులు, బార్ అసోసియేషన్, అందరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మందస సర్పంచ్ ప్రతినిధి చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, కోశాధికారి వై.తులసీదాసు, ఉపాధ్యక్షుడు బడియా వల్లభరావు, జాయింట్ సెక్రెటరీ జె.శాంతారావు, మట్ట ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి తగ్గింపుతో వైద్య రంగంలో మార్పులు

**ఇచ్ఛాపురం, అక్టోబరు 11(వార్త):** జీఎస్టి తగ్గింపుతో వైద్య రంగంలో సమూల మార్పులు చోటు చేసుకున్నాయని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి వైద్యులు పాతిర్ల దేవేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మందులు వర్తక సంఘం మరియు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జీఎస్టీ 2.0 లో భాగంగా మందులు, వైద్య పరికరాలు, క్యాన్సర్, షుగర్, బిపి తదితర మందులు,నిత్యవసర వస్తువులు పై తగ్గిన జిఎస్టి పై అవగాహన కల్పించారు. అలాగే గతంలో వస్తువులు ధరలు ప్రస్తుతం ధరలు వాటి తేడాను వివరిస్తూ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా మందులు వర్తక సంఘ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంగాల జానకిరామ్ రెడ్డి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి వైద్యాధికారి డా:పి దేవేంద్ర రెడ్డి, వైద్య సిబ్బంది మందులు వర్తక సంఘ కార్యదర్శి సుధీర్ కుమార్ రౌలో, పొట్ట కిషోర్,అన్నారావు, ఖగపతి ,దుర్గాప్రసాద్, నరసింగ సాహు, సంతోష్ సాహు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతోనే మద్యం విక్రయాలు : ఎక్సైజ్ సీఐ



**వీరఘట్టం, అక్టోబరు11(వార్త):** రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నాణ్యమైన మద్యమును అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తుందని ఎక్సైజ్ సి.ఐ సూర్య కుమారి వెల్లడించారు శనివారం మండల కేంద్రం వీరఘట్టంలోని తమ సిబ్బంది తో మద్యం దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీలను నిర్వహించారు ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు ప్రతి స్టేషన్ పరిధిలో మద్యం షాపులు మరియు బార్ల నందు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించాక అక్కడికక్కడే నమూనాలను పరీక్షించి ఆ తరువాత రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నంలో గల ఎక్సైజ్ లేబరేటరీ కి పంపించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గత అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించడం జరిగిందన్నారు నివేదికలో ఇచ్చిన వివరాలను బట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్నటువంటి మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్టుగా వెల్లడైందన్నారు ఇక మీదట కూడా ప్రతి నెల అన్ని షాపుల నందు నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం యొక్క నాణ్యతను తెలుసుకోవడం జరుగుతుందన్నారు వినియోగదారు లకు ఎవరికైనా మద్యం నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 14405 కి ఫిర్యాదు చేయవచ్చునని ఆమె వివరించారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేడు హరిపురంలో 'వర్తమానం నుండి గతం వైపు' పుస్తక పరిచయ సభ

**మందస, అక్టోబరు 11(వార్త):** 'వర్తమానం నుండి గతం వైపు' పుస్తక పరిచయ సభ హరిపురంలో ఈ నెల 12న(ఆదివారం) మధ్యాహ్నం 2గంటలకు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆఫీస్(ఎస్బీఐ ఎదురుగా)లో నిర్వహిస్తున్నట్టు ప్రజా విజ్ఞాన వేదిక ప్రతినిధులు చెప్పారు. పుస్తకాన్ని మామిడి కోదండరావు రచించారని, సభకు సభాధ్యక్షులుగా మార్పు జగన్మోహనరావు(ప్రజా విజ్ఞాన వేధిక కన్వినర్), పరిచయ కర్తలుగా డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు(సామాజిక కార్యకర్త), రజితేంద్ర రెడ్డి(యస్.ఎ.తెలుగు, ప్రజా విజ్ఞానవేదిక, మందస), ఆహ్వానితులుగా గున్న రమేష్ (యు.టి.యఫ్. జిల్లా సెక్రటరీ), సవర సోమలయ్య(ప్రజా విజ్ఞాన వేదిక సభ్యుడు), జి. భీమారావు(ఎ.పి.టి.యఫ్. జిల్లా ఉపాధ్యక్షుడు), కొర్నాన సాంబమూర్తి(పి.ఆర్.టి.యు. మండల అధ్యక్షుడు), హడ్డి మాష్టారు, మార్పు మన్మధరావు, దాసరి ఈశ్వరరావు, ధర్మార్పు వెంకట రావు, కొర్నాన ఉమాపతి, పులారి దుర్యోధన, డి. నారాయణరావు(ప్రజా విజ్ఞాన వేదిక సభ్యులు), తెంబూరు కాళిదాసు(యస్.ఎ. తెలుగు) వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘ ప్రతినిధులు కోరారు.

# కల్తీ మద్యం నియంత్రించి బెల్టు షాప్‌లు అరికట్టండి



**ఇచ్ఛాపురం, అక్టోబరు11(వార్త):** రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలు నిలిపి వేసి, బెల్ట్ షాపులను నియంత్రించాలని జిల్లా వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉలాల భారతీ దివ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి తిరుపతినాయుడుకి వినతిపత్రం అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున, రాష్ట్ర ప్రజల తరపున ఈ వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో మద్యం వ్యాపారానికి సంబంధించి వాస్తవాలు వివరించారు. చంద్రబాబు హయాంలో "ప్రెసిడెంట్ మెడల్", "గవర్నర్ రిజర్వ్", "బూమ్ బూమ్", "పవర్ స్టార్", "లెజెండ్" వంటి 254 మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఉన్న 20 డిస్టిలరీలలో 14 చంద్రబాబు పాలనలోనే అనుమతులు ఇచ్చారన్నారు. 2014-19 మధ్య లిక్కర్ విక్రయాలు 2.88 కోట్ల కేసుల నుండి 3.84 కోట్ల కేసులకు పెరిగాయన్నారు. బీర్ విక్రయాలు 1.74 కోట్ల కేసుల నుంచి 2.77 కోట్ల కేసులకు పెరిగాయని, గతంలో ఎక్సైజ్ మంత్రిగా ఉన్న జవహర్ బీర్‌ను "హెల్త్ డ్రింక్" అంటూ ప్రచారం చేశారని, అయప్ప మాల వేసుకునే వారు మందు తాగకపోవడంతో ఆదాయం తగ్గిపోతోందని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు బాధపడ్డారన్నారు. 2015లో చీకటి జీవోల ద్వారా బార్లు, మద్యం దుకాణాలపై ప్రివిలేజ్ పన్ను రద్దు చేసి రాష్ట్ర ఖజానాకు రూ.5,200 కోట్ల నష్టం కలిగించారని (కాగ్ నివేదిక ప్రకారం)అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేపట్టిన సంస్కరణల వల్ల 2019 అక్టోబర్ 1 నుంచి మద్యం దుకాణాలను ప్రభుత్వ పరం చేశారని, 4,380 ప్రైవేట్ లిక్కర్ షాపులను 2,934కి తగ్గించారని, 43,000 బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేశారని, పర్మిట్ రూమ్‌లను రద్దు చేశారని, లిక్కర్ విక్రయాలు 3.84 కోట్ల కేసుల నుంచి 3.32 కోట్ల కేసులకు (14%) తగ్గాయని, బీర్ విక్రయాలు 2.77 కోట్ల కేసుల నుంచి 1.12 కోట్ల కేసులకు (60%) తగ్గాయన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసి మద్య వ్యసనానికి ప్రత్యామ్నాయం చూపించారని ప్రస్తుత పరిస్థితులు ఇటీవల కల్తీ మద్యం తయారీ మాఫియా తిరిగి చెలరేగుతోంద న్నారు. తంబళ్లపల్లె (కమ్మవారిపల్లి) టీడీపీ నేత కట్టా సురేంద్రనాయుడు ఈ నెల 4న కల్తీ మద్యం కేసులో అరెస్ట్ అయ్యారన్నారు. ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. కార్యక్రమంలో కామేశ్వరి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ, ఎంపీపీ బోర పుష్ప, ఇచ్ఛాపురం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుశీల, పాతపట్నం మహిళా అధ్యక్షురాలు అసి మందాకని, గీత, మీనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటీన్




**కోటబొమ్మాళి, అక్టోబరు 11(వార్త):** రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రూ.61 లక్షల వ్యయంతో నిర్మాణ పనులకు జూన్ 28న శంఖు స్థాపన చేశారు. ప్రారంభించిన మూడు నెలల్లో పనులు పూర్తి చేసి సంబందిత గుర్తేదారుడు ప్రారంభానికి సిద్ధం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద గడిచిన 500 రోజులుగా పేదలకు రూ.5లకే రుచికర భోజనం అందించటం జరుగుతుంది. నూతనంగా నిర్మించిన అన్నా క్యాంటీన్ ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయం దగ్గరలో ఉండటంతో కార్యాలయాలకు వచ్చే ప్రజల మరింత మంది అన్నక్యాంటీన్లో భోజనం చేసే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

## ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే వేడుకలు



**పలాస, అక్టోబరు 11(వార్త):** రామ క్రిష్ణపురంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్, గురునాథ్ పరిరక్షణలో ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే చిహ్నం ఆకృతిలో కూర్చుని అబ్బురాపరిచారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అక్టోబర్ 11న నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మల్ల రమేష్ మాట్లాడుతూ బాలికలు విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, సమానత్వం, బాల్యవివాహం వంటి అంశాల్లో ఎదుర్కొంటున్న సవాళ్లు గురించి అవగాహన పెంపొందించాలని సూచించారు. తల్లిదండ్రులు, సమాజ ప్రముఖులు బాలికలకు అవకాశం కల్పించి, స్ఫూర్తి కల్పించాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**కోటబొమ్మాళి, అక్టోబరు 11(వార్త):** కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త, ప్రస్తుత రేషన్ డీలర్ చింతల సింహాచలం తండ్రి చింతల మల్లేసు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి శనివారం నాడు పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుమారుడు సింహాచలంకు ఆ కుటుంబ నేపథ్యం, స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల మాజీ అధ్యక్షుడు తర్ర రామకృష్ణ, మాజీ సర్పంచ్ లు సిమ్మ నారాయణరావు గుండ లక్ష్మణరావు, పల్లి రాంబాబు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం



**సరుబుజ్జిలి, అక్టోబరు11(వార్త):** పాలవలసలో ఉచిత పశువైద్య శిబిరాన్ని పశు సంవర్ధక పాలిటెక్నిక్ కాలేజ్, ప్రిన్సిపాల్ డా.వెంకటరమణమూర్తి ప్రారంభించారు. డా.ఆర్.ఆనందరావు, డా.జి.నారాయణరావు, డా.జి.శ్రీనివాసరావు, డా.మెట్ట జ్యోత్స్న, పాల్గొని వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు, గర్భకోశ చికిత్సలు, గొర్రెలకు, మేకలకు లివర్, కాల్షియమ్ టానిక్స్, పాడి పశువులకు మినరల్ మిక్చర్స్ పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 26 మంది ఫైనల్ ఇయర్ డిప్లొమా స్టూడెంట్స్, శలాంత్రి, కునజమ్మన్నపేట పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## 13న పాలకొండలో వైసీపీ నిరసన

**వీరఘట్టం, అక్టోబరు11(వార్త):** వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు వడమలో ఉన్న పాలకొండ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి లు పిలుపునిచ్చారు .ఈ మేరకు శనివారం వారు ప్రకటన జారీ చేశారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా తయారు చేశారని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా ఇదే తంతును కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలని హరిస్తున్నారని వారు అన్నారు. ఇటువంటి దారుణమైన పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు .కావున నియోజకవర్గంలో జడ్పీటీసీ లు,ఎంపీపీ లు,వైస్ ఎంపీపీ లు, చైర్మన్ లు వైస్ ఛైర్మన్ లు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు,నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు

## అంబేద్కర్ చిత్రపటాల పంపిణీ



**ఇచ్ఛాపురం, అక్టోబరు11(వార్త):** ముత్యాలమ్మ పేట లోనీ కుటుంబాలకు అంబేద్కర్ చిత్ర పటాలను జై భీమ్ సేన జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సల్ల దేవరాజు చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ జై భీమ్ సేన అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తుందని. జై బీమ్ సేన ఇంటింటికి అంబేద్కర్ చిత్రపటాలను, ఇంటింటికి భారత రాజ్యాంగమును పంపిణీ చేయడం జరుగుతుందని,.అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోజై భీమ్ సేన జిల్లా అధ్యక్షులు బుస్క ఈశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొప్పవెంకట్రావు,మరియు దళిత నాయకులు బోనేల ఆనంద్ , దీపాల వాసుదేవరావు ,లండ శేఖర్, తునియా మాధవరావు,మహిళలు పాల్గొన్నారు.

## వికేఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



**ఇచ్ఛాపురం, అక్టోబరు11(వార్త):** స్థానిక మెయిన్ రోడ్డు సత్యనారాయణ స్వామి ఆలయం ఎదురుగా వి కే అర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించారు. ప్రముఖ అర్థో పెడిక్ వైద్యులు డాక్టర్ వెచ్చ సంతోష్, ప్రముఖ గైనకాలిజిస్టు వెచ్చ నీలిమ దంపతులు ఆధ్వర్యంలో హాస్పిటల్ ప్రారంభించారు. జెడ్ పి టి సి ఉప్పాడ నారాయణమ్మ, వి అర్ వో ఉప్పాడ రాజారెడ్డి, కౌన్సిలర్ లు ఆసి లీలా రాణి,కాళ్ళ దిలీప్ యాదవ్ నందికి జానీ, రంగాల శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఎన్ పండా,తేజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాప్‌ల్లో శాంపిల్స్ సేకరణ



**ఇచ్ఛాపురం, అక్టోబరు11(వార్త):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు మద్యం షాప్ లలో శాంపిల్స్ సేకరణ చేసినట్లు ఏక్సిజే సి ఐ పి డి ప్రసాద్ చెప్పారు.గత రెండు నెలల్లో 121 శాంపిల్స్ సేకరించినట్లు చెప్పారు.విశాఖపట్నం ల్యాబ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకుమద్యం దుకాణాలు తనిఖీ చేశారు.

## దొంగలని ముద్ర వేయడం సరికాదు

**సరుబుజ్జిలి, అక్టోబరు11(వార్త):** ఇంటి పనులకు వేళ్ళిన వారిని దొంగలనడం సరైన పద్ధతి కాదని దళితుల పై దాడులు చేయడం ఏమిటని మూల సవలాపురం ప్రెసిడెంట్ శ్రీనివాసరావు అన్నారు. తప్పు చేసి ఉంటే పోలీసు వ్యవస్థలు,కోర్టులు ఉన్నాయి. దాడులు చేసిన వ్యక్తులుపై కేసులు నమోదు చేయాలని కోరారు.



# ఆర్ఓబీ నిర్వాసితుల స్థల పనుల పరిశీలన



**పలాస, అక్టోబరు 11(వార్త):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని, నిర్వాసితులు కోసం కేటాయించిన స్థలంపై పనులు వేగం చేయాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కామేశ్వరావు అన్నారు. శనివారం కాశీబుగ్గ, సూదికొండ లేబర్ కాలనీ మధ్య లో రైల్వే బ్రిడ్జి నిర్వాసితులకు ఇచ్చిన స్థలా పనులు పరిశీలించారు. 97 మంది నిర్వాసితులకు ఒక్కొక్కరికి సెంటు నర స్థలము ఇవ్వడానికి ఏకరన్నార స్థలాన్ని చదును చేసి దీపావళికి నిర్వాసితులకు ఎమ్మెల్యే శిరీష చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. నిర్వాసితుల కోసం కేటాయించిన స్థలంపై ఏ మేరకు పనులు జరుగుతున్నాయని టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జి సూర్యనారాయణ, చంద్రశేఖర్ త్యాడి, అంబటి కృష్ణమూర్తి, సవర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546